# రోడ్డు భద్రత వారోత్సవాల చిత్రాలు




రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ
తెలంగాణ, హైదరాబాద్

# రోడ్డు భద్రత విద్య

## (రోడ్డు భద్రత - జాతి భవిష్యత్తు)

ROAD SAFETY AUTHORITY

## ప్రాథమిక స్థాయి - 4, 5, 6, 7 తరగతులు




రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ
తెలంగాణ, హైదరాబాద్

# రోడ్డు భద్రతా విద్య

# కరదీపిక

## ప్రాథమిక స్థాయి - 4, 5, 6, 7 తరగతులు

**శ్రీ టి. విజయ్‌కుమార్, ఐ.ఏ.ఎస్.**
కమీషనర్, పాఠశాల విద్యాశాఖ
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ టి. క్రిష్ణ ప్రసాద్, ఐ.పి.ఎస్.,**
డి.జి.పి. & ఛైర్మన్, రోడ్ సేఫ్టీ అథారిటీ,
తెలంగాణ, హైదరాబాద్.

ROAD SAFETY AUTHORITY

**రోడ్ సేఫ్టీ అథారిటీ,**
**తెలంగాణ, హైదరాబాద్.**

**ట్రాఫిక్ పోలీస్‌శాఖ**
**తెలంగాణ, హైదరాబాదు.**

**రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ**
**తెలంగాణ, హైదరాబాదు.**

# ముందుమాట

పిల్లలందరికీ....

మనం ప్రతి రోజు మన అవసరాలు తీర్చుకునేందుకు ఒక చోటు నుండి మరో చోటుకి ప్రయాణిస్తూ ఉంటాము. అయితే ఈ ప్రయాణంలో అందరూ తమ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోలేకపోతున్నారు. మార్గ మధ్యంలో ఎన్నో కారణాల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. దాంతో వారి జీవితం చిన్నాభిన్నమై ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారు.

ఇట్టి ప్రమాదాలకు లోనుకాకుండా నియంత్రిస్తూ మన తెలంగాణ ప్రభుత్వ పోలీసుశాఖ నిర్విరామంగా కృషి చేస్తోంది. వివిధ మార్గాల ద్వారా ప్రజలలో అవగాహన పెంచుతోంది.

రోడ్డు ప్రమాదాలలో చిన్నారులు ఎక్కువగా ఉండడం గమనార్హం. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పిల్లలు రోడ్డుపై నిబంధనలను పాటిస్తూ ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరుకోవడానికి తెలంగాణ పోలీసుశాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (ఎస్.సి.ఇ.ఆర్.టి.), తెలంగాణ వారి సౌజన్యంతో ఈ మాడ్యూల్ రూపొందించబడింది.

**ఈ కరదీపికలో 4వ తరగతి విద్యార్థులకు 'రోడ్డు భద్రత–ప్రాముఖ్యత, రోడ్డు ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు', 5వ తరగతి విద్యార్థులకు 'ట్రాఫిక్ సిగ్నల్స్–సైన్ బోర్డులు, వాహనాలపై ప్రయాణం', 6వ తరగతి విద్యార్థులకు 'రోడ్డు ప్రమాదాలు–కారణాలు, అత్యవసర ఫోన్ నెంబర్లు, ప్రథమ చికిత్స, గోల్డెన్ అవర్' మరియు 7వ తరగతి విద్యార్థులకు 'భద్రతా చర్యలు–సురక్షిత ప్రయాణం, విద్యార్థులకు రవాణా సౌకర్యం, స్కూలు బస్సుల కొరకు తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు' మొదలగు అంశాలను వాటి సంబంధిత చిత్రాలతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సరళ భాషలో వ్రాయబడినది.**

రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీపడవద్దన్న దృఢ సంకల్పంతో పాఠశాల దశలోనే విద్యార్థులలో రోడ్డు భద్రతా బీజాలను నాటితే మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని, సురక్షితంగా తమ గమ్యం చేరుకుంటారని కోరుకుంటున్నాము.

ఇందులో పొందుపరిచిన విషయాలు, పిల్లలు వారి తల్లిదండ్రులతో, చుట్టుపక్కల వారితో, స్నేహితులతో చర్చించి రోడ్డు భద్రతపై సమాజంలో అవగాహన కల్పించినట్లయితే రోడ్డు భద్రత ప్రజలందరి జీవనశైలిలో భాగమవుతుందని ఆశిస్తున్నాము.

**టి. క్రిష్ణ ప్రసాద్, ఐ.పి.ఎస్.**
అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,
రోడ్ సేఫ్టీ అథారిటీ, తెలంగాణ, హైదరాబాద్.

స్థలం: హైదరాబాద్
తేది: జూన్, 2019

# ముందుమాట

పిల్లలందరికీ...

రోజు రోజుకీ పెరుగుతున్న అధిక జనాభా, అదే స్థాయిలో పెరుగుతున్న వాహనాల సంఖ్య, రోడ్డు నియమాల పట్ల అవగాహన లోపించడం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. నేటి బాలలు రేపటి పౌరులు కావున పిల్లలలో రోడ్డు భద్రత పట్ల అవగాహన పెంచడానికి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి వివిధ తరగతుల్లో రవాణా విద్య పాఠ్యాంశాలను ప్రవేశపెట్టి పాఠశాల విద్యా శాఖ తనవంతు ప్రయత్నం చేస్తుంది.

జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం–2005, రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం – 2011 మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ 2015లో రోడ్డు భద్రతపై ప్రకటించిన బ్రెసీలియా డిక్లరేషన్‌లోని ఆశయాలను నెరవేర్చడానికి ఈ కరదీపిక రూపొందించబడినది.

ఈ కరదీపికలో రోడ్డు భద్రత ఆవశ్యకత, రవాణా వ్యవస్థ రకాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించుటకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన మొదలగు అంశాలను పొందుపరచడమైనది. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సరళభాషలో సంబంధిత చిత్రాలతో వ్రాయబడినది. ఈ కరదీపికలోని బాక్సుల్లో ఇచ్చిన అంశాలు, ప్రతీ పేజీలో క్రింద ఇవ్వబడిన నినాదాలు విద్యార్థుల అవగాహన మరింత పెంపొందించడానికి దోహదపడతాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ శాఖ, పాఠశాల విద్యాశాఖ (ఎస్.సి.ఇ.ఆర్.టి.)ల సమన్వయంతో రోడ్డు భద్రతపై రూపొందించబడిన ఈ కరదీపిక విద్యార్థినీ విద్యార్థులలో చైతన్యం పెంపొందించడమే కాక తన భద్రతతో పాటు ఇతరుల భద్రతకు సహాయపడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గడానికి మరియు నివారించడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నాము.

జనవరి, 2017
హైదరాబాద్.

**ఎస్. జగన్నాథ రెడ్డి**
**సంచాలకులు**
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

## రూపకల్పనలో పాల్గొన్నవారు

**డా॥ ఆర్. గణపతి,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., లాడెల్ల, దామెర (మం), వరంగల్ రూరల్.
**శ్రీ ఎన్. రాజ్‌పాల్ రెడ్డి,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., శివరాంపల్లి, జనగాం.
**శ్రీమతి హెచ్. హిరణ్య,** ఎస్.ఎ., ప్ర.ఉ.పా., బొల్లారం, హైదరాబాద్.
**శ్రీమతి ఎ. జానకి దేవి,** ఎస్.ఎ., ప్ర.ఉ.పా., శేరిలింగంపల్లి, రంగారెడ్డి.
**శ్రీ కె. చంద్రశేఖర్ ,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., శ్రీరంగవరం, మేడ్చల్.
**శ్రీమతి వి. ఉమారాణి,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., అమీర్‌పేట, రంగారెడ్డి.
**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., షాబాద్, రంగారెడ్డి.
**శ్రీ ప్రసూన్ కుమార్,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., డోంగ్లి, కామారెడ్డి.
**శ్రీ ఎ. అశోక్ కుమార్,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., శనిగరం, వరంగల్ అర్బన్.
**శ్రీ ఎల్లయ్య,** పి.జి.టి., మోడల్ స్కూల్, శాలిగౌరారం, నల్లగొండ.
**శ్రీ ఎన్.సి. జగన్నాథ్,** ప్రా.పా, కుల్సుంపురా, హైదరాబాద్.

## గ్రాఫిక్స్ & డిజైనింగ్

**శ్రీ దార కన్నయ్య,** డి.పి.ఓ.,
ఎస్.సి.ఇ.ఆర్.టి, తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ ఒరుగంటి వెంకన్న ,** డి.పి.ఓ.,
ఎస్.సి.ఇ.ఆర్.టి, తెలంగాణ, హైదరాబాద్.

## సమన్వయం

**శ్రీమతి కె.ఎస్. సత్యప్రియ,**
ఉపన్యాసకురాలు, ఎస్.సి.ఇ.ఆర్.టి,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ జి. హరీశ్,**
ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్, గోషామహల్
హైదరాబాద్.

## సలహాదారులు

**శ్రీ పి. శ్రీనివాస్,**
ఆర్.టి.ఓ., హైదరాబాద్.

**శ్రీ ఎ.వి.. శ్రీనివాస్,**
డి.ఎస్.పి., రోడ్ సేఫ్టీ అథారిటీ, హైదరాబాద్.

**శ్రీ ఎల్. విజయ్ కుమార్,**
ఎ.సి.పి., తెలంగాణ పోలీస్ అకాడమీ.

**శ్రీమతి ఎం. నాగమణి,**
ఎ.సి.పి., తెలంగాణ పోలీస్ అకాడమీ.

## ముఖ్యసలహాదారులు

**శ్రీ ఎస్. జగన్నాథరెడ్డి,**
సంచాలకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ ఎ.వి. రంగనాథ్, ఐ.పి.ఎస్.,**
డి.సి.పి. ట్రాఫిక్,
హైదరాబాద్.

## ప్రత్యేక సలహాదారులు

**శ్రీ జి. కిషన్, ఐ.ఏ.ఎస్.,**
పాఠశాల సంచాలకులు,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ టి. క్రిష్ణ ప్రసాద్, ఐ.పి.ఎస్.,**
అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,
రోడ్ సేఫ్టీ అథారిటీ, తెలంగాణ, హైదరాబాద్.

## విషయసూచిక


| క్ర.సం. | తరగతి | పాఠ్యాంశం | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | 4వ తరగతి | రోడ్డు భద్రత – ప్రాముఖ్యత | 1–3 |
| 2. | 5వ తరగతి | ట్రాఫిక్ సిగ్నల్స్ – సైన్ బోర్డులు | 4–8 |
| 3. | 5వ తరగతి | వాహనాలపై ప్రయాణం | 9–10 |
| 4. | 6వ తరగతి | రోడ్డు ప్రమాదాలు – కారణాలు | 11–16 |
| 5. | 7వ తరగతి | భద్రతా చర్యలు – సురక్షిత ప్రయాణం | 17–23 |
| 6. | 7వ తరగతి | విద్యార్థులకు రవాణా సౌకర్యం | 24–26 |

# 4వ తరగతి

# 1. రోడ్డు భద్రత - ప్రాముఖ్యత

## (4వ తరగతి)

**చదవండి..... ఆలోచించండి.**

రహదారులపైన జరిగే ప్రమాదాలు, గాయాల బారినుండి వ్యక్తిగత రక్షణ పొందడమే రోడ్డు భద్రత. రహదారులపై వాహనాలు నడిపే డ్రైవర్‌లు చేసే తప్పులు, ట్రాఫిక్ నియమాలు పాటించని డ్రైవర్లు, భద్రతా చర్యలు పాటించని పాదచారుల వలన కలిగే ప్రమాదాలను తగ్గించడానికి చేపట్టే రక్షణ చర్యలే రోడ్డు భద్రతా చర్యలు. రోడ్డుపై నడిచే ప్రతి వ్యక్తికీ వారు పాదచారులైనా, సైకిల్ లేదా మోటార్ సైకిల్ నడిపే వారైనా, ఇతర ప్రయాణీకులైనా రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశముంది.

కావున పెద్దలైనా, పిల్లలైనా ప్రతి ఒక్కరికీ రోడ్డు భద్రతా నియమాలు, రోడ్డును ఉపయోగించే విధానం తెలిసి ఉండాలి. పెద్దల పర్యవేక్షణ లేని పిల్లలు, యువకులే అధిక శాతం రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారు. అందువలన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమవంతు బాధ్యతగా వారి విద్యార్థులు, పిల్లలకు బాల్యం నుండే రోడ్డు నియమాలు, భద్రతా చర్యలను గురించిన అవగాహన కల్పించాలి.

రోడ్డుపై నడిచే విధానం, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డుపైన ఉండే ట్రాఫిక్ సిగ్నల్స్, ఇతర సైన్‌బోర్డుల గురించి అందరికీ అవగాహన కల్పించడమే ఈ చిన్న పుస్తకం యొక్క ఉద్దేశ్యం.



**రహదారి భద్రతా నియమాలను పాటించు - ప్రమాదాలను నివారించు**

## రోడ్డును ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

రోడ్డును ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ క్రింది జాగ్రత్తలను పరిశీలించండి.




**జీబ్రాక్రాసింగ్ వద్ద రోడ్డు దాటుతున్న విద్యార్థులు**

- రోడ్డును దాటేటప్పుడు మీ కుడి, ఎడమ ప్రక్కలను చూసి వాహనాలు రాని సమయంలోనే దాటాలి.
- రోడ్డు మీద గీయబడి ఉన్న జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డును దాటాలి.
- ఎవరైనా పెద్ద వాళ్ల చేయి పట్టుకొనే రోడ్డును దాటాలి.
- దాటేటప్పుడు రోడ్డుపైన పరుగెత్తకూడదు.



**రోడ్డు ప్రక్కన ఫుట్‌పాత్‌పైన నడుస్తున్న చిత్రం**

- రోడ్డుపైన అడ్డదిడ్డంగా నడిస్తే ప్రమాదాలు జరుగుతాయి.
- రోడ్డును ఉపయోగించే సమయంలో ఫుట్‌పాత్‌పైనే నడవాలి.
- రోడ్డుపైన ఫుట్‌పాత్ లేకపోతే ఎదురుగుండా వస్తున్న వాహనాలను గమనిస్తూ కుడివైపు నుండి నడవాలి.

**భద్రతను పాటించడం - బాధ్యతను గుర్తించడం**



- వృద్ధులు, వికలాంగులు మొదలగు వారికి రోడ్డు దాటుటలో సహాయ పడండి.



- రద్దీగా ఉన్న రోడ్లపై చాలా జాగ్రత్తగా ఉండాలి.

**నీ జాగ్రత్తే నీ రక్షణ!**

# 5వ తరగతి

# 2. ట్రాఫిక్ సిగ్నల్స్ - సైన్ బోర్డులు

## (5వ తరగతి)

రోడ్డుపైన వివిధ సైన్ బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ మన భద్రత కోసం ఉంటాయి. వాటిని పరిశీలిస్తూ భద్రతా సూచనలను పాటించాలి.



- రోడ్డు కూడళ్ళలో (చౌరస్తా) ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి ట్రాఫిక్ సిగ్నల్స్ ఉంటాయి.

- ఎరుపు రంగు లైట్ వెలిగినప్పుడు స్టాప్ లైన్ వద్ద వాహనాలు ఆగాలి.





- పసుపు రంగు లైట్ వెలిగినప్పుడు వాహనాల స్పీడ్‌ను తగ్గించి ఆగడానికి మరియు వెళ్లడానికి సంసిద్ధులై ఉండాలి. ఆకుపచ్చ లైట్ వెలిగే వరకు వేచి ఉండాలి.


**భద్రతా సూత్రాలను ధిక్కరించడం – ప్రమాదాలను ఆహ్వానించడం**



- ఆకుపచ్చ లైట్ వెలిగినపుడు ఇంజన్ స్టార్ట్ చేసి ముందుకు వెళ్ళాలి.
- ముందుకు వెళ్ళేటప్పుడు అటూ, ఇటూ వస్తున్న వాహనాలను గమనిస్తూ వాహనాన్ని నడపాలి.

మన భద్రత కోసం ఇంకా కొన్ని సైన్ బోర్డులు రోడ్డు ప్రక్కన ఉంటాయి. వాటిని గమనిస్తూ వాహనాలను నడపాలి.

- ఎరుపు రంగు బోర్డు ఉన్న చోట వాహనాలను ముందుకు పోకుండా ఆపాలి.







- పార్కింగ్ బోర్డు ఉన్న చోట వాహనాలను నిలపాలి.

- నో పార్కింగ్ బోర్డు ఉన్న చోట వాహనాలను నిలుపరాదు.




భద్రత పాటిస్తే పన్నీరు – లేకుంటే కన్నీరు




- స్కూల్ జోన్ అని ఉన్న చోట, స్కూల్ ఉంటుంది కనుక వాహనాల వేగం తగ్గించి జాగ్రత్తగా వెళ్ళాలి.

- "పెడెస్ట్రియన్ క్రాసింగ్" వద్ద పాదచారులు రోడ్డును దాటుతారు. అందువలన పరిసరాలను గమనిస్తూ వాహనాన్ని ఆపాలి. పాదచారులు రోడ్డు దాటిన తర్వాతనే వాహనాన్ని ముందుకు పోనివ్వాలి.






- 'No Entry' బోర్డు ఉన్న చోట వాహనాలు ముందుకు వెళ్లడానికి ప్రవేశం ఉండదు.



- 'వన్ వే సైన్' ఉన్న చోట రోడ్డుపై ఒక వైపునే ప్రవేశం ఉంటుంది.

**భద్రతపై మనసు పెట్టు – ప్రమాదాలను అరికట్టు**



- 'రైట్ టర్న్' ఉన్న చోట రోడ్డు కుడి వైపుకు మరలుతుంది.

- 'లెఫ్ట్ టర్న్' ఉన్న చోట రోడ్డు ఎడమ వైపుకు మరలుతుంది.





- 'ఓవర్ టేకింగ్ ప్రొహిబిటెడ్' బోర్డు ఉన్న చోట ముందు ఉన్న వాహనాలను దాటి వెళ్లరాదు.

**మీకు తెలుసా?**

రోడ్డు ప్రమాదాల వల్ల అత్యంత తక్కువగా మరణాలు సంభవిస్తున్న దేశం స్వీడన్. ఇక్కడ సగటున ఒక సం॥నికి లక్షమంది ప్రజలలో 2.8 మంది మాత్రమే రోడ్డు ప్రమాదాల కారణంగా మరణిస్తున్నారు.

ప్రమాదాలతో సాహసం కన్నా – భద్రతతో సావాసం మిన్న

**మీరు ప్రతిరోజు ఆటలు ఆడుతారు కదా! ఆటలను ఆటస్థలంలోనే ఆడుకోవాలి.**

- రోడ్డు పైన ఆటలాడితే వాహనాల వలన ప్రమాదాలు జరుగుతాయి.





- రోడ్డు పైన గాలిపటాలు ఎగురవేయకూడదు.

**మీకు తెలుసా?**

**ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మొదటిసారిగా ఆగస్టు 5, 1914లో అమెరికన్ ట్రాఫిక్ సిగ్నల్ కంపెనీ ఒహాయో రాష్ట్రంలోని క్లీవ్‌లాండ్ నందు ప్రవేశ పెట్టారు.**

రోడ్డు ప్రమాదం – కుటుంబానికి తీరని శోకం

# 3. వాహనాలపై ప్రయాణం

## (5వ తరగతి)

మనం ప్రతిరోజు పాఠశాలకు ఆర్.టి.సి. బస్సులో, స్కూలు బస్సులో, ఆటోలో, ఇతర వాహనాలలో వెళ్తాము. అప్పుడు ప్రమాదాలు జరుగకుండా ఈ క్రింది భద్రతా చర్యలు తీసుకోవాలి.




**స్కూలు బస్సులోకి క్యూలో నిలబడి ఎక్కుతున్న విద్యార్థులు**

- బస్సును ఎక్కేటప్పుడు క్యూలో నిలబడి ఎక్కాలి. ఒకరినొకరు తోసుకుంటూ ఎక్కకూడదు.
- బస్సు రన్నింగ్‌లో ఉన్నప్పుడు ఎక్కకూడదు, దిగకూడదు.




- బస్సు ఫుట్‌బోర్డు (మెట్లపైన) వ్రేలాడుతూ ప్రయాణం చేస్తే ప్రమాదం జరుగుతుంది. ఒక్కొక్కసారి మరణం కూడ సంభవించవచ్చు.

**మీకు తెలుసా?**

ఒక ప్రదేశంలో వాయు కాలుష్య తీవ్రతను గాలి నాణ్యతా సూచిక (Air Quality Index) ద్వారా తెలియజేస్తారు. ఇది ఎంత ఎక్కువ ఉంటే అంతగా వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్నట్లు అర్థం.

**వాహనాలతో ఆటలాడటం – ప్రాణాలతో చెలగాటం**



### మోటరుసైకిల్ పైన పరిమితికి మించి ప్రయాణం

- స్కూటర్‌పైన, మోటారుసైకిల్‌పైన ఇద్దరి కంటే ఎక్కువ మంది ప్రయాణం చేయకూడదు.
- ఈ ప్రయాణం వలన ప్రమాదాలు జరుగుతాయి.

**పరిమితికి మించి ప్రయాణం చేస్తే జరిమానా విధించబడుతుంది.**

- ఎక్కువ మంది ప్రయాణం చేస్తున్న ఆటోలో ఎక్కకూడదు. దాని వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంది.





**పాఠశాల బస్సు ఢీకొని చిన్నారి మృతి**

రాజపేట, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాల బస్సు ఢీకొని నల్గొండ జిల్లా రాజపేట మండలం రేణికుంటలో గురువారం ఐదేళ్ల చిన్నారి మృతి చెందింది. రేణికుంటకు చెందిన శ్రీశైలం, స్వప్నల కుమార్తె బుడిగె భువన రాజపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో యూకేజీ చదువుతోంది. రోజులాగే తరగతులు పూర్తయిన అనంతరం పాఠశాల బస్సులోనే స్వగ్రామానికి బయల్దేరింది. వర్షం కారణంగా ఇంటికి సమీపంలో బస్సు దిగి ముందు నుంచి వెళ్తుండగా అదే బస్సు ఢీకొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.

- స్కూలు బస్సు ఎక్కే సమయంలో బస్సు వెనకాల నిలబడకూడదు. డ్రైవర్ గమనించకుండా బస్సును వెనుకకు నడిపితే ప్రమాదం జరుగుతుంది.

**మీకు తెలుసా?**

**ఒక వాహన వేగాన్ని గంటకు 5 కి.మీ. చొప్పున పెంచినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం 40% పెరుగుతుంది.**


**భద్రత నియమాలు పాటించు – జీవన ప్రమాణాన్ని పెంచు**

# 6వ తరగతి

# 4. రోడ్డు ప్రమాదాలు - కారణాలు

## (6వ తరగతి)

ప్రతి రోజూ మనం వార్తా పత్రికలు చదివేటప్పుడు ఎన్నో ప్రమాదాలు జరిగాయని చదువుతూ ఉంటాము. ఈ ప్రమాదాల కారణంగా ఎంతో మంది గాయాలపాలవుతున్నారు. మరికొంత మంది




ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు గల కారణాలు ఏమిటో మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- చిన్న పిల్లలు / యువత విచక్షణారహితంగా వాహనాలు నడపడం మూలంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.
- అనేక సంఘటనల్లో ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థులు, యువకులు, తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు.
- నిర్ణీత వయస్సు (18 సం॥రాలు) వచ్చిన తరువాత మాత్రమే మరియు రవాణా శాఖ వారు జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్సు పొందిన తర్వాతనే వాహనాన్ని నడపాలి.

**మీకు తెలుసా?**

**రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం ద్విచక్ర వాహనాల వల్లనే సంభవిస్తున్నాయి. 2015లో 31.5% ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వల్ల సంభవించాయి.**

**అనాలోచితంగా వాహనాన్ని నడపకు – ఆపదలను కొని తెచ్చుకోకు**

- చిన్న పిల్లలను ముందు కూర్చోబెట్టి హాండిల్ వారిచేతి కిచ్చి వాహనం నడిపించడం కూడా ప్రమాదానికి కారణమవుతుంది.
- కారు Dash Board పై ఉన్న స్క్రీన్‌లో సినిమా చూస్తూ డ్రైవింగ్ చేయడం కూడా ప్రమాదానికి కారణం అవుతుంది.
- నిద్రమత్తులో ఉండి వాహనాలు నడపడం వలన కూడా ప్రమాదాలు జరుగుతాయి.
- ప్రక్కన వారితో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన కూడా ప్రమాదాలు జరుగుతాయి.
- ప్రతి పౌరుడు రోడ్డు పైన ఏర్పాటు చేసిన భద్రతా సూచికలు మరియు సంజ్ఞల పైన పూర్తి అవగాహనను కలిగి ఉండాలి.

**కారణాలు :**

- Tender Age: చిన్న వయస్సులో వాహనాలు నడపడం వలన వాహనాన్ని పూర్తిగా కంట్రోల్ చేయలేరు. రోడ్డుపై ఒక్కసారిగా వచ్చిన వాహనాన్ని చూసి భయపడి ఏం చేయాలో తెలియక ప్రమాదానికి గురౌతుంటారు.
- Teenage: యువకులు ఇతర వాహనాలు తమ వాహనాన్ని దాటి వెళ్లడం తమకు అవమానంగా భావిస్తారు. దానితో వేగాన్ని పెంచి ప్రమాదానికి గురౌతుంటారు.
- At the time of Festivals: సంబరాలు, హోలీ వంటి పండుగలు జరుపుకునేటప్పుడు వాహనాన్ని వివిధ భంగిమలతో





త్రిప్పుతూ ప్రమాదానికి గురౌతుంటారు.

- Imitation: సినిమాల ప్రభావంతో కూడా తమ హీరోలు చేసిన వివిధ రకాల ఫీట్స్ చేసి ప్రమాదాలకు గురౌతుంటారు.


యువత మేలుకో --మద్యం మానుకో - ప్రాణాలు నిలుపుకో



**Drunk and Drive :** మద్యం సేవించి రోడ్డుపై వాహనాలు నడపడం, హైవేలపై భారీ వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురౌతున్నారు. ఇతరులను ప్రమాదాలకు గురిచేస్తున్నారు.

**Cell Phone :**సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ చుట్టు ప్రక్కల గమనించకుండా వాహనాన్ని నడపడం కూడా ప్రమాదాలకు కారణమవుతుంది. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ రోడ్డు దాటడం, రైల్వే ట్రాక్‌ను దాటటం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.





**Over Load :** చిన్న వాహనాలపై ఎక్కువ బరువు పెట్టడం వలన, ఒకే వాహనంపై చాలా మంది ప్రయాణించడం వలన వాహనాన్ని కంట్రోల్ చేయలేక ప్రమాదాలకు గురౌతున్నారు.

**మీకు తెలుసా?**

భారత దేశంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రతీ సంవత్సరం జనవరి నెలలో జరుపుకుంటారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి అనేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

**అతివేగం – ప్రమాదాలకు మూలం**



**Over Speed :** నిర్ణీత వేగంతో ప్రయాణం చేయడం శ్రేయస్కరం. కానీ చాలా మంది అత్యుత్సాహంతో వేగంగా వాహనాన్ని నడిపి వారు ప్రమాదాలకు గురి కావడమే కాక ఇతరులకు కూడా హాని కలిగిస్తున్నారు.



**Turnings :** మలుపుల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. మలుపులను వాహనదారులు సరిగా అంచనా వేయలేకపోవడం, ఇతర వాహనాలను అధిగమించే ప్రయత్నంలో కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి.

**Race on the Road :** రోడ్లపై యువకుల రేసుల వలన కూడా ప్రమాదాలు జరుగు తున్నాయి.



**Wrong Route :** పట్టణాలలో, నగరాలలో మరియు హైవేలలో రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురౌతున్నారు.

**Man holes :** మ్యాన్ హోల్స్ నిర్వహణ సరిగా లేకపోవడం వలన వర్షాలు వచ్చినపుడు, నీరు పోవడానికి తీసిన మ్యాన్ హోల్స్‌ని మూత సరిగా వేయకపోవడం వలన అందులో పడి ప్రజలు ప్రమాదాలకు గురౌతున్నారు.



వేగం వద్దు – ప్రాణాలేముద్దు



**Animals :** వాహనాలకు అడ్డంగా కుక్కలు, గొర్రెలు, ఆవులు రోడ్డుపైకి రావడం వలన ప్రమాదానికి గురౌతున్నారు.

**Drowsiness :** రాత్రి వేళలో సరైన ఆహారం, నిద్ర లేకుండా వాహనాన్ని నడపడం వలన కూడ ప్రమాదానికి కారణమవుతుంది. పొగ మంచు కారణంగా కూడా ప్రమాదాలు జరుగుతుంటాయి.

## SOS :

**SOS** అనగా Save Our Soul – మమ్మల్ని కాపాడండి.

National Highwayపై ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే దగ్గరలో ఉన్న SOS Phone ని Lift చేయాలి. వెంటనే అది కేంద్ర కార్యాలయంలో రింగ్ అయి అక్కడ ఉన్న అటెండెంట్ మనకు జరిగిన ప్రమాదాన్ని లేదా మనకు కావలసిన సహాయాన్ని తెలుసుకొని మన వద్దకు సహాయకులను వెంటనే పంపిస్తారు.



## ప్రథమ చికిత్స, గోల్డెన్ అవర్ :

ప్రథమ చికిత్స అనగా ఏదైనా ప్రమాదం జరిగినపుడు సరియైన వైద్య సేవలు అందే సమయానికే ముందు చేసే చికిత్స. ప్రమాదం

**మీకు తెలుసా?**

మోటారు సైకిల్, స్కూటర్ వంటి ద్విచక్ర వాహనాలను నడిపే వారు ధరించే హెల్మెట్‌ను డాక్టర్ ఎడిక్ గార్డ్‌నర్ రూపొందించారు.

మెల్లగా నడుపు – ప్రాణాలు నిలుపు

జరిగినపుడు మొదటి గంటలో ఆసుపత్రికి తీసుకువెళ్ళి సరైన వైద్య సేవలు అందించడం వల్ల ప్రమాదానికి గురైన వారి ప్రాణాలను కాపాడవచ్చు మరియు ప్రమాదం వలన జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు. దీనిని Golden Hour అని అంటారు.

**ప్రమాదాలు జరిగినపుడు క్రింది నెంబర్‌లకు ఫోన్ చేస్తే ప్రభుత్వ సిబ్బంది మన వద్దకు వచ్చి కావాల్సిన సహాయం చేస్తారు.**

**అత్యవసర ఫోన్ నెంబర్స్ :**

| | |
|---|---|
| **1** | హైవే ఎమర్జెన్సీ నంబర్ |
| **100** | పోలీస్ |
| **101** | అగ్నిప్రమాదం |
| **102** | అంబులెన్స్ |
| **108** | ఇ.ఎమ్.ఆర్.ఐ. |
| **1073** | ట్రాఫిక్ హెల్ప్‌లైన్ |
| **1098** | చైల్డ్ హెల్ప్‌లైన్ |
| **1099** | ట్రాఫిక్ సహాయం |

**మీకు తెలుసా?**

**స్కూలు బస్సులు పసుపు రంగును కలిగి ఉండటానికి కారణం ఇతర రంగుల కన్నా పసుపు రంగు పరిధీయ దృష్టిలో సులభంగా గుర్తింపబడుతుంది.**

**మీకు తెలుసా?**

**అంబులెన్స్‌ల ముందు భాగంలో ఆంగ్లంలో అంబులెన్స్ పదం యొక్క అక్షరాలు తిరగేసి రాస్తారు. ఎందుకంటే ముందు వెళుతున్న వాహనం యొక్క వెనుక చూపే అద్దం (rear view mirror) సైడ్ మిర్రర్‌లలో ఆ పదం అక్షరాలను సరైన విధంగానూ, పెద్దవి గానూ చూపిస్తుంది.**

# 7వ తరగతి

# 5. భద్రతా చర్యలు - సురక్షిత ప్రయాణం

## (7వ తరగతి)



రోడ్డు అనేది పాదచారులు, వాహనాలు వెళ్లే ప్రదేశం. రోడ్లపై వాహనదారులు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండకపోతే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి మనమందరం ట్రాఫిక్ నిబంధనలను, సూచిక బోర్డుల పట్ల కనీస అవగాహన కలిగి ఉన్నట్లయితే సురక్షిత ప్రయాణం సాధ్యం.

ఈ క్రింది వాటిని గమనించండి.



**ద్విచక్ర వాహనాలపై వెళ్ళేటప్పుడు తప్పకుండా హెల్మెట్‌ను ధరించండి.**

**మీకు తెలుసా?**

**'నో హాంకింగ్ జోన్'లో (హారన్ మ్రోగించడం) హారన్ ఉపయోగించకూడదు. ఆసుపత్రుల వద్ద, న్యాయస్థానాల వద్ద, పాఠశాలల వద్ద, ప్రార్థనా స్థలాల వద్ద, ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల వద్ద నో హాంకింగ్ జోన్ బోర్డులు కనిపిస్తాయి.**

**భద్రతపై మనసు పెట్టు - ప్రమాదాలను అరికట్టు**



కారులో వెళ్ళేటప్పుడు సీటు బెల్టు అందరూ తప్పకుండా పెట్టుకోవాలి.

వాహన చోదకులు స్కూల్ జోన్ ప్రాంతాల్లో పిల్లలను గమనిస్తూ నెమ్మదిగా వెళ్ళాలి.





స్కూల్ జోన్ అని సూచిక లేనప్పటికీ రోడ్డుపై పసుపు పచ్చ గీతలున్నచో అది స్కూల్ జోన్ పరిధిలోకి వస్తుంది.

**మీకు తెలుసా?**

జీబ్రా క్రాసింగ్ అను పదాన్ని 1948లో బ్రిటిష్ పార్లమెంట్ సభ్యుడు జేమ్స్ కలఘాన్ మొదటిసారిగా ప్రయోగించాడు.

భద్రత పాటిస్తే సుమాంజలి – భద్రత లోపిస్తే భాష్పాంజలి

18 సం॥రాలలోపు పిల్లలు వాహనాలు నడుపుటకు అనుమతి లేదు.






మద్యం త్రాగి వాహనం నడుపుట నేరం.

సూచించిన ప్రాంతంలోనే వాహనాలను పార్క్ చేయండి.



**మీకు తెలుసా?**

ప్రధాన రహదారులపై విశాలమైన డివైడర్ల మధ్య మొక్కలను పెంచుతారు. ఎందుకంటే ఎదురుగా వస్తున్న వాహనాల నుండి వచ్చే ప్రకాశవంతమైన వెలుతురు కారణంగా వాహన చోదకులు తమ దృష్టి మరల్చకుండా ఉంటుంది. పైగా మొక్కల పెంపకం పర్యావరణ కాలుష్యంను తగ్గించుటకు ఉపయోగపడుతుంది.

భద్రతను తెలుసుకో – బంధాన్ని పెంచుకో

రోడ్డుపై పెంపుడు జంతువులను వదిలి వేయరాదు. రోడ్డుపై నడిచేటప్పుడు పెంపుడు జంతువులను జాగ్రత్తగా పట్టుకోండి.





వాహనం నడుపుటకు ముందు వాహన స్థితిని పరిశీలించండి. బ్రేకులు, టైర్లు, ఇంధనం మొదలైనవి సరిగా ఉన్నవో లేవో సరిచూసుకోవాలి.

చిన్న పిల్లలను సీట్లపై నిల్చోబెట్టడం చేయకూడదు.




**మీకు తెలుసా?**

ప్రపంచంలో రోడ్డు ప్రమాదాల ద్వారా అధికంగా మరణాలు సంభవిస్తున్న దేశాలలో భారతదేశం ఒకటి. మనదేశంలో సగటున దాదాపు 400 మంది ప్రతి రోజూ రహదారి ప్రమాదాల వల్ల మరణిస్తున్నారు. అయితే ప్రపంచ రోడ్డు గణాంకాలు 2015 ప్రకారం రష్యా ప్రథమ స్థానంలో ఉండగా, భారత్ ద్వితీయ స్థానంలో ఉంది.

**లిప్తపాటు నిర్లక్ష్యం - భవిష్యత్తు అలక్ష్యం**

అంబులెన్స్ / 108 వాహనాలకు దారి ఇవ్వండి.






వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ ఉపయోగించకూడదు.

రోడ్డుపై వాహనాలను అడ్డదిడ్డంగా నడుపరాదు.





వాహనాలను రాంగ్ రూట్‌లో నడుపరాదు.

శృతి తప్పిన భద్రతా భావం – గతి తప్పును నీ జీవన రాగం

రోడ్డు మలుపుల దగ్గర దాటేటప్పుడు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి.





వాహన చోదకుల ఏకాగ్రతకు భంగం కలుగరాదు.

కారులో పిల్లలను గట్టిగా అరవడం, ఏడవడం లేదా ఆడుకోవడం చేయనీయకండి.






ఒక వాహనానికి మరియొక వాహనానికి మధ్య 50 మీటర్ల దూరం పాటించాలి.

**భద్రతా నియమాలు పాటించు – అందరి ప్రాణాలు రక్షించు**

ఈ గుర్తు ఉన్న చోట హారన్ మ్రోగించరాదు.






పరిమితి వేగానికి మించి వాహనాలను నడుపరాదు.

**మీకు తెలుసా?**

రోడ్డు ప్రమాదాల వల్ల మన దేశ జాతీయాదాయం సంవత్సరానికి 3% హరించుకుపోతోంది.

**మీకు తెలుసా?**

వాహన ప్రమాద మరణాల్లో 90% తక్కువ, మధ్యస్థాయి ఆదాయ దేశాలలో సంభవిస్తున్నాయి.

ట్రాఫిక్ సిగ్నల్‌ను పాటించు – భద్రతగా జీవించు

# 6. విద్యార్థులకు రవాణా సౌకర్యం

## (7వ తరగతి)

విద్యార్థులకు స్కూలుకు వెళ్లడానికి వివిధ రకాల రవాణా వ్యవస్థలు, మార్గాలు ఉన్నాయి. విద్యార్థుల రవాణా వ్యవస్థ అనగా విద్యార్థులను స్కూలుకు మరియు ఇతర కార్యక్రమాలకు విద్యార్థులను చేరవేయడం. పాఠశాల రవాణా వ్యవస్థలో భాగంగా విద్యార్థులు తమంతట తాముగా నడిచి రావడం లేదా సైకిల్‌పై రావడం లేదా కుటుంబ సభ్యుల వెంట రావడం లేదా బస్సులో గాని ఆటోలో గాని రావడం ఏర్పాటు చేసుకుంటారు.

### స్కూలు ప్రయాణ సాధనాలు :

**1. నడక / సైకిల్ :** విద్యార్థి ఆరోగ్యంగా ఉండటానికి మరియు అన్ని రకాలుగా అభివృద్ధి కొరకు ఇది అత్యుత్తమ పద్ధతి. పాఠశాల ఇంటికి సమీపంలో ఉండడం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేని ప్రాంతాల్లో ఇది సాధ్యం. పర్యావరణ పరిరక్షణకు మరియు చౌకైన ఉత్తమ రవాణా మార్గం.






**2. ప్రజా రవాణా వ్యవస్థ :**

ఇది విద్యార్థుల కొరకు ఉన్న సాధారణ రవాణా వ్యవస్థ. విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోవడానికి చౌకైన బస్సు పాస్ సౌకర్యం ఉంటుంది. ప్రభుత్వం వారి ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం.

**మీకు తెలుసా?**

**2015 సం॥లో రోడ్డు ప్రమాదాల కారణంగా మరణాలు అధికంగా సంభవించిన రాష్ట్రాలలో తమిళనాడు ప్రధమ స్థానంలో ఉండగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ 7వ స్థానంలో, తెలంగాణ 10వ స్థానంలో ఉన్నాయి.**

**రోడ్డును జాగ్రత్తగా వాడండి – సురక్షితంగా ఇంటికి చేరండి**




### 3. ఆటోలు :

విద్యార్థులను స్కూలుకు తీసుకొని రావడం మరియు ఇంటి వద్ద దింపటానికి ఆటోలను కూడా చాలా మంది తల్లిదండ్రులు ఉపయోగిస్తున్నారు. ఆటో డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నదో లేదో సరిచూసుకోవాలి. ఆటో రన్నింగ్ కండీషన్‌ను కూడా అప్పుడప్పుడు పరీక్షించాలి.

### 4. స్కూలు బస్సు :

విద్యార్థులను స్కూలుకు తీసుకొని రావడం మరియు ఇంటి వద్ద దింపటానికి స్కూలు బస్సు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు. ఇది స్కూలు వద్ద రద్దీ నివారణతో పాటు తల్లిదండ్రుల వ్యయప్రయాసలను తగ్గిస్తుంది.




**స్కూలు బస్సుల కొరకు తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు :**

- స్కూలు బస్సు పసుపు రంగులో ఉండాలి మరియు బస్సు ముందు, వెనుక 'on school duty' అని తప్పనిసరిగా రాయాలి.
- పరిమితికి మించి విద్యార్థులను స్కూలు బస్సులో ఎక్కించకూడదు మరియు విద్యార్థులను సీట్లలో ఇరుకుగా కూర్చోబెట్టకూడదు.
- ప్రతి బస్సులో ప్రథమ చికిత్స బాక్సు మరియు త్రాగు నీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలి.
- అవసరమైన చోట్ల సీటు బెల్టులను బిగించాలి.
- బస్సుకు ఇరువైపులా కనబడే విధంగా స్కూలు పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్ వ్రాయాలి.

- స్కూలు బస్సు నడిపే డ్రైవర్‌కు సంబంధిత రంగంలో కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి మరియు ఎలాంటి ట్రాఫిక్ ఉల్లంఘనకు సంబంధించిన కేసులు ఉండకూడదు.
- ప్రతి స్కూలు బస్సులో పిల్లలను బస్సు దింపడానికి, ఎక్కించడానికి మరియు సురక్షిత ప్రయాణము కొరకు ఒక సహాయకుడిని నియమించాలి.
- స్కూలు యాజమాన్యము మరియు తల్లిదండ్రులు స్కూలు బస్సును తనిఖీ చేసి దాని స్థితిని రిజిస్టరులో నమోదు చేయాలి.

**ఇలా చేయండి:**

- రోడ్డును భద్రతగా దాటే విధానాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు చిన్నప్పటి నుండే నేర్పాలి.
- రోడ్డు దాటేటప్పుడు పిల్లలు పెద్దవాళ్ళ సహాయంతో దాటాలి. పోలీస్ ఉన్న చోట అతని సహాయం తీసుకోవాలి.
- పాదచారులు ఫుట్‌పాత్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలి.
- రోడ్డుపైన అడ్డదిడ్డంగా నడువరాదు.
- ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నది మన భద్రత కోసమే. వాటిని తప్పనిసరిగా పాటించాలి.
- రోడ్డు ఆట స్థలం కాదు. రోడ్డుపైన క్రికెట్, మొదలైన ఆటలాడటం, గాలిపటాలు ఎగురవేయడం చేయకూడదు.

**మీకు తెలుసా?**

**రోడ్డు భద్రత (Road Safety) లను పదాల్ని మొదటిసారిగా 1906 సం॥లో హెన్నీ, సి.పియర్సన్ తన 'రబ్బర్ టైర్స్ అండ్ ఆల్ ఎబౌట్ దెమ్' అను గ్రంథంలో ఉపయోగించారు.**

**రోడ్డు నియమాలు పాటించడం మన ప్రథమ కర్తవ్యం**